# <u>పత్రికా ప్రకటన</u>

తేది:15.03.2023

ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రవిడియన్ & కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో “భారతీయ భాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థ” అనే అంశంపై మూడు రోజుల కార్యశాల (వర్క్‌షాపు)ను భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం వారి సౌజన్యంతో బుధవారం రెండవ రోజు ల్వింగిస్టిక్స్ విభాగం సెమినారు హాలులో ప్రారంభించారు.

రెండవ రోజు డా.వి.పళని సంస్కృత భాషకు తెలుగు భాషకు గల సారూప్యతలను, భాషా భేధాలను, సంస్కృత యొక్క పలుకుబడి ఏ విధంగా తెలుగు భాషపై పడింది ఎందుకు ఇతర భాషల పదాలను మనం వాడుక తెలుగు భాషలో ఎక్కువగా వినియోగిస్తున్నామని అన్నారు. ఈ వినియోగము వలన తెలుగు భాష యొక్క ఉనికి ఏవిధంగా ప్రమాదంలో పడుతున్నది, వీటిని ఎలా అధిగమించాలని చాలా సోదాహరణలతో విశేషణాత్మకంగా వివరించారు.

అనంతరం తమిళ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డా.యస్.కర్పగం భారతీయ శాస్త్రీయ సంగీతంలోని వివిధ రకాలు వాటిని ఏఏ కాలాల్లో ఎవరు ప్రోత్సహించారు మొత్తం భారతదేశంలో గల సంగీత రకాలు, అవి భారతీయ జీవన విధానంలో ప్రజలతో ఎలా మమేకం అయినవి, భారతీయ కలలను ప్రోత్సహించిన రాజ వంశాలు, సంగీత కలామతల్లికి తమ జీవితాన్ని అంకితం చేసిన ఎందరో వాగ్గేయకారులు, పండితులు వారు చేసిన సేవలను ఉదాహరణలతో వివరించారు. అలాగే డా.కర్పగమ్ వద్ద పరిశోధన చేస్తున్న కుమారి రూబవతి వారి ఆచార్యులసూచనల మేరకు కొన్ని కీర్తనలకు నృత్యరీతులను ప్రదర్శించారు.

మధ్యాహ్నం జరిగిన చర్చాగోష్టిలో డా.తారీఖ్ ఖాన్, కేంద్రీయ భారతీయ భాషల సంస్థ, మైసూరు వారు ప్రసంగిస్తూ.. జాతీయ అనువాద మిషన్‌లో భాగంగా ప్రస్తుత కాలాన్ని మరియు రాబోతున్న తరాలకు వివిధ రకాల పాఠ్యాంశాలకు సంబంధించిన అనువాదాల ఆవశ్యకతను ఈ అనువాదాల వలన కలిగే ఉపయోగాలను వివరించారు.

ఈ కార్యశాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా ద్రవిడియన్ & కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్ అంబేద్కర్ మరియు కోఆర్డినేటర్స్ ఆచార్య ఎం.సి.కేశవమూర్తి & డా.ప్రసాద్ నాయక్ నిర్వహించడం పట్ల శ్రోతలు విశ్వవిద్యాలయ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DEPARTMENT OF DRAVIDIAN AND COMPUTATIONAL LINGUISTICS
DRAVIDIAN UNIVERSITY
KUPPAM - 517426
in Collaboration With
BHARATIYA BHASHA SAMITI
MINISTRY OF EDUCATION, GOVT. OF INDIA
Organizes
3-day National workshop on
Indian Logical Agreement System in Languages
(14th - 16th, March, 2023)
All are Welcome
PROF. AWADESH KUMAR MISHRA
Chief Coordinator
Bharatiya Bhasha Samiti
PROF. GANESAN AMBEDKAR
Head
Ministry of Education
आज़ादी का अमृत महोत्सव


DRAVIDIAN UNIVERSITY
KUPPAM - 517426
in Collaboration With
PROF. GANESAN AMBEDKAR
Head


ation With
HASHA SAMITI
TION, GOVT. OF INDIA
anizes
al workshop on
ent System in Languages
March, 2023)
Welcome
SH KUMAR MISHRA
oordinator
Bhasha Samiti
DKAR
Father of the
Pann equivala
raga


rasar – Thirukurunthogai,
avam, Thiruviruttham
Sentamil Pathigangal - Thiru
asagar - Paavai, Ammanai, Tellenam &
Chalal
Divya prabhandham – Three Thousand
MAXHUB



